క్లుప్తంగా

ఇద్దరిపై కేసు

జమ్మికుంట: పంట నష్టం చేసిన ఓ ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ రామకృష్ణ శనివారం తెలిపారు. మున్సిపల్ పరిధి కేశవపూర్ గ్రామానికి చెందిన పోల్నేని మధవరావు అనే వ్యక్తి భూమిలో అదే గ్రామానికి చెందిన పోల్నేని రాజు, పోల్నేని సంపత్‌రావు అనే ఇద్దరు పత్తి పంట చేనును ట్రాక్టర్‌తో దున్నారు. రూ.20వేల వరకు నష్టం జరిగిందని బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

కట్నం కేసు..

ప్రేమించి పెళ్లి చేసుకొని కాపురం చేసి ఆ తర్వాత వరకట్నం తీసుకురావాలని వేధింపులకు పాల్పడుతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లి జిల్లాకు చెందిన కరుణశ్రీని జమ్మికుంట పట్టణానికి చెందిన గడ్డం శ్రీనాథ్ ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. కొంతకాలంగా వరకట్నం తీసుకురావాలని దూషిస్తూ వేధింపులకు పాల్పడ్డాడు. కరుణశ్రీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

నిధులు మంజూరు చేయాలి



ప్రణవ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ముస్లిం నాయకులు

హుజూరాబాద్: పట్టణంలోని సైదాపూర్ రోడ్డులో గల షాదీఖానా పునర్నిర్మాణం కోసం నిధులను మంజూరు చేయాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్‌కు ముస్లిం నాయకులు వినతిపత్రం సమర్పించారు. షాదీఖానా ప్రాంతాన్ని స్థానిక ముస్లిం నాయకులతో కలిసి పరిశీలించారు. నిరుపేద ముస్లింల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని షాదీఖానాను తిరిగి పునర్నిర్మాణం చేస్తే ప్రయోజనం చేకూరుతుందన్నారు. ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ అబ్దుల్, అజీమ్, మహమ్మద్ ఫయాజ్ తదితరులున్నారు.

ప్రణవ్‌ను కలిసిన ముదిరాజ్ కులస్తులు

వీణవంక: కొండపాక గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు హుజూరాబాద్‌లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ బాబును మార్యదపూర్వకంగా కలిసి సన్మానించారు. గ్రామంలో నూతనంగా పెద్దమ్మ తల్లి ఆలయాన్ని సొంత ఖర్చులతో నిర్మిసున్నామని, విరాళం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఏఎంసీ డైరెక్టర్ మదాసు సునీల్, మ్యాడగోని శ్రీనివాస్, ఆవాల రామకృష్ణ, కలవేని సంపత్, రవికుమార్, గోపి, సమ్మయ్య, సారయ్య, రాజయ్య, కనకయ్య ఉన్నారు.

గోరింటాకు ఉత్సవం

చొప్పదండి: పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆషాఢ మాసం పురస్కరించుకొని గోరింటాకు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గౌరి పూజ నిర్వహించి గోరింటాకును అమ్మవారికి సమర్పించారు. చీకట్ల లచ్చయ్య ఆధ్వర్యంలో భజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనుమాండ్ల రాజేశం , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నవోదయలో సీటు



నవదీప్

గన్నేరువరం: చొప్పదండి నవోదయ విద్యాలయంలో ఆరోతరగతి ప్రవేశ పరీక్షలో గన్నేరువరంకు చెందిన విద్యార్థి అర్హత సాధించాడు. విజ్ఞాన్ హైస్కూల్‌లో మణి నవదీప్ గతేడాది 5వతరగతి పూర్తి చేసుకోగా.. ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి సీటు సాధించాడని పాఠశాల కరస్పాండెంట్ బూర వెంకటేశ్వర్లు, ప్రిన్స్‌పాల్ బూర భానుచైతన్య శనివారం తెలిపారు.

కృషితోనే విజయం



మాట్లాడుతున్న రవీందర్‌రావు

రామడుగు: క్రమపద్ధతిలో లభించే శిక్షణతోపాటు పట్టుదలతో కృషి చేస్తే దేనిలోనైనా విజయం సాధించొచ్చని కిమ్స్ విద్యాసంస్థల చైర్మన్ పేర్యాల రవీందర్‌రావు సూచించారు. వెదిర గ్రామంలోని కిమ్స్ లా కళాశాలలో శనివారం నిర్వహించిన వార్షికోత్సవ, వీడ్కోలు సమావేశంలో పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వైస్ చైర్మన్ సాకేత రామరావు, ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, వెంకటస్వామి, కొమురయ్య, కిషన్, వంశీ, కీర్తి, ఏవో చారి, రమ్య, సిబ్బంది పాల్గొన్నారు.

పోచమ్మ బోనాలు

కరీంనగర్‌కల్చరల్: కరీంనగర్‌లోని గోదాంగడ్డ రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ఆలయంలో సమర్పించారు. మాజీ మేయర్ సునీల్‌రావు హాజరై బోనం ఎత్తుకున్నారు. రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు.. ఉపాధి ఫుల్లు

- పని కోసం కార్మికులు పట్టణాలకు పోయేది లేదు
- కార్పెంటర్, మేస్త్రీలకు చేతినిండా పనులు



ఇప్పలపల్లిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు

శంకరపట్నం: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులతో కార్మికులకు ఉపాధి లభిస్తోంది. పనుల కోసం పట్టణాలకు వెళ్లే పరిస్థితి తప్పింది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల పథకంతో గూడు లేని నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేశారు. కేశవపట్నం, కరీంపేట గ్రామాల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు నిర్మించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం కేశవపట్నం, కొత్తగట్టు, మొలంగూర్ గ్రామాలను ఎంపిక చేసింది. కానీ అది కాగితాల వరకే పరిమితమైంది. డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టకపోగా.. పదేళ్ల తర్వాత అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం శంకరపట్నం మండలానికి 555 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది. ఇళ్ల నిర్మాణంలో మేస్త్రీలు, కూలీలు, సెంట్రింగ్ కార్మికులు, కార్పెంటర్లు, ఎలక్ట్రీషియన్, గ్రానైట్, ఇటుక తయారీదారులు తదితరులకు పని దొరుకుతోంది. కార్పెంటర్లు ఉపాధి లేక వ్యవసాయ పనులు చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు గుమ్మాలు, తలుపులు, కిటికీల పనులతో బీజీగా ఉన్నారు. ఎలక్ట్రీషియన్లు, భవన నిర్మాణరంగ కార్మికులు వివిధ పనుల్లో నిమగ్నమయ్యారు.



దుగోడ పడుతున్న కార్పెంటర్

రెండు నెలలుగా బిజీ



నాకున్న భూమితోపాటు మరికొంత కౌలుకు తీసుకుని వరి, కూరగాయలు పండించాను. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి మా గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేశారు. ఇళ్ల నిర్మాణాలు జోరుగా సాగుతుండడంతో రెండు నెలలుగా కఱ్ర పనులు చేస్తున్నాను.

– దేవరాజ్, కార్పెంటర్, ఇప్పలపల్లి

చేతినిండా పనులు



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు జరుగుతుండటంతో ఆయా గ్రామాల్లో వైరింగ్ పనులు చేస్తున్నాను. ప్రస్తుతం చేతినిండా పనులు దొరుకుతున్నాయి. పనులు దొరుకుతుండడంతో సంపాదనకు డోకా లేదు.

– ముస్కిల్, ఎలక్ట్రీషియన్

గ్రామాలకు వస్తున్నారు

ప్రతీ గ్రామంలో తాపీ, సెంట్రింగ్ కార్మికులకు చేతినిండా పనులు దొరుకుతున్నాయి. ఇంతకుముందు పనుల్లేక కరీంనగర్ పోయేవారు. ఇప్పుడు పనుల కోసం గ్రామాలకు వస్తున్నారు.

– పిట్టల సమ్మయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం

హుజూరాబాద్: బీసీ బిల్లుకు క్యాబినెట్‌లో ఆమోదం తెలపడాన్ని హర్షిస్తూ శనివారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. పంజాల అరవింద్‌గౌడ్, చిన్నాల శ్రీకాంత్, సందీప్, రాకేశ్‌రెడ్డి, బొంకూరి కుమార్‌యాదవ్, దూడ శ్రీకాంత్, రంజిత్‌రెడ్డి తదితరులున్నారు.

చొప్పదండి: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, కొత్తూరి మహేశ్, గుర్రం నీరజ, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, నిజానపురం చందు, గుర్రం రాజేందర్‌రెడ్డి, కొట్టె అశోక్, వల్లాల కృష్ణహరి, ముద్దం తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్‌లో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

జమ్మికుంట: పట్టణంలోని గాంధీచౌక్ వద్ద పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేశ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. దేశిని కోటి, సతీశ్‌రెడ్డి, ఎగిత అశోక్, సలీం, మంద అశోక్, నాయకులు పాల్గొన్నారు.

గన్నేరువరం: గన్నేరువరంలో బాణసంచా కాల్చి సీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మార్గం మల్లేశం, నాయకులు శ్రీనాథ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కోటి, అనిల్, శ్రీధర్‌రెడ్డి, నవీన్, తిరుపతి, వెంకటేశ్వర్లు, నర్సయ్య, తిరుపతి, వేణు తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఆలయ చైర్మన్ రాజిరెడ్డి, నాయకులు క్షీరాభిషేకం చేశారు.

వెంకట్రాజం మృతి పార్టీకి తీరని లోటు

చిగురుమామిడి: ఇందుర్తికి చెందిన సీపీఐ నాయకుడు, మాజీ ఎంపీపీ వేముల వెంకట్రాజం మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన వేముల వెంకట్రాజం కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. గాగిరెడ్డిపల్లి, బొమ్మనపల్లి, రేకొండ గ్రామాల్లో మృతిచెందిన దొంతరవేని చినగట్టయ్య, తమ్మిశెట్టి రాములు, గంప వీరన్న, మామిడి అజయ్ కుటుంబాలను రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్‌తో కలిసి పరామర్శించారు. నాగెల్లి లక్ష్మారెడ్డి, అందె స్వామి, గూడెం లక్ష్మి, బూడిద సదాశివ, అందె చిన్నస్వామి, కాంతాల శ్రీనివాస్‌రెడ్డి, తేరాల సత్యనారాయణ, బోయిన పటేల్, నాయకులున్నారు.



వెంకట్రాజం కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న చాడ వెంకట్‌రెడ్డి

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



ఎస్సైని సన్మానిస్తున్న ముస్లింలు

శంకరపట్నం: ప్రార్థనా మందిరాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై శేఖర్‌రెడ్డి సూచించారు. కేశవపట్నం, అంబాల్‌పూర్, ఏరడపల్లి, తాడికల్, కరీంపేట, కొత్తగట్టు మసీదు కమిటీ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఎస్సైని సన్మానించారు. ఖాజామోహినొద్దీన్, షేక్ హుస్సేన్, రహీం, చాంద్‌పాషా, ఇమామ్, జమీల్ పాల్గొన్నారు.

కుక్కల బెడదతో బెంబేలు

ఇల్లందకుంట: సీతంపేట గ్రామంలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. సిరిసేడు–బూజునూర్ ప్రధాన రోడ్ల వెంబడి వాహనదారులు ప్రయాణం చేయాలంటేనే జంకుతున్నారు. సాయంత్రం, రాత్రి సమయంలో చికెన్ సెంటర్ల వద్ద నక్కి వాహనదారులను గుంపులుగా వెంబడిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. వీటి బెడద తాళలేక రాత్రివేళలో ప్రయాణం చేయాలంటే భయపడుతున్నారు. ఇక్కడి పరిస్థితి తెలియని స్థానికేతరులు ఈ రోడ్డులో ప్రయాణిస్తున్నప్పుడు వారిని వెంటాడిన ఘటనలో అనేకమంది వాహనదారులు కింద పడి గాయాలపాలయ్యారు. ఇటీవల పర్లపల్లికి చెందిన ఓ వ్యక్తి బైక్‌పై నుంచి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. ఇటీవల గ్రామానికి చెందిన మంకమ్మ రాజయ్య, పిట్టల కొంరయ్య కుక్క కాటుకు గురై తీవ్రంగా గాయపడ్డారు. వార్డుల్లో గుంపులుగా తిరుగుతున్న కుక్కలను చూసి స్థానికులు భయాందోళన చెందుతున్నారు. చిన్నారులపై కుక్కలు దాడి చేస్తున్నాయి. విద్యార్థులను పాఠశాలకు పంపాలంటే తల్లిదండ్రులు జంకుతున్నారు. రాత్రివేళ ఒంటరిగా బయటకు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పోవాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. కొన్ని నెలలుగా సమస్య తీవ్రంగా ఉందని ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. శునకాల నియంత్రణకు పంచాయతీ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.



సీతంపేటలో శునకాలు

విద్యార్థులకు వైద్య పరీక్షలు

చొప్పదండి: పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో డాక్టర్ కీర్తన ఆధ్వర్యంలో విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వాతావరణంలో మార్పులు సంభవించినందున జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ ఎల్.స్వాతి, సూపర్‌వైజర్ జి.శ్రీదేవి, పుష్పలత, నారాయణరెడ్డి, పద్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రవాణాదారుల అరెస్టు

కరీంనగర్‌రూరల్: కరీంనగర్‌రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి తదుపరి చర్యల నిమిత్తం కోర్టులో హాజరుపర్చినట్లు సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి మానేరువాగు నుంచి ఇసుకను ట్రాక్టర్లలో అక్రమంగా రవాణా చేస్తున్న యజమానులు ఎలవేణి అనిల్, బోనగిరి శ్రీధర్‌ను పట్టుకున్నట్లు వివరించారు. గతంలో ఇసుక రవాణా చేస్తున్న పట్టుబడిన చేగుర్తికి చెందిన కోటగిరి శ్రీనివాస్‌గౌడ్‌ను తహసీల్దార్ రాజేశ్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. సొంత పూచీకత్తుపై బైండోవర్ చేయించినట్లు వివరించారు.

బోధన నైపుణ్యాలు పెంచుకోవాలి

కొత్తపల్లి: విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా అధ్యాపకులు బోధన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని శాతవాహన విశ్వవిద్యాలయ ఎంబీఏ విభాగం బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ మనోహర్ అన్నారు. చింతకుంటలోని ఎస్ఆర్ఎం డిగ్రీ, పీజీ కళాశాలలో ×నేటి సమాజంలో అధ్యాపకుల పాత్ర≈ అంశంపై శనివారం టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందికి జరిగిన అవగాహన సదస్సుకు హాజరై మాట్లాడారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉన్నతంగా రాణించాలంటే నాణ్యమైన విద్య అందించాలన్నారు. కళాశాల చైర్మన్ ఎం.తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ వి.పవన్ కుమార్, కళాశాల ఐక్యూఏసీ నోడల్ ఆఫీసర్ ఎండీ ఖ్వాజా మొయినొద్దీన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచుకోకుండానే తుప్పు

- వైకుంఠ రథం టైర్లు చోరీ
- పోలీసులకు ఫిర్యాదు చేయని అధికారులు

ఇల్లందకుంట: సుమారు నాలుగున్నరేళ్ల క్రితం రూ.10లక్షలతో కొనుగోలు చేసిన వైకుంఠ రథం ప్రారంభానికి నోచుకోకుండానే తుప్పు పడుతోంది. రెండేళ్లు ఎంపీడీవో కార్యాలయం.. రెండున్నరేళ్ల నుంచి గ్రామ పంచాయతీ ఆవరణలోనే నిలిపడంతో వైకుంఠ రథం టైర్లను దుండగులు చోరీ చేసి వాటి స్థానంలో పాత టైర్లను అమర్చారు. చోరీ విషయం అధికారులకు తెలియదా? పోలీసులకు ఫిర్యాదు చేయలేదా అని పలువురు విమర్శిస్తున్నారు. చోరీ వెనక ఎవరి పాత్ర ఉందనేది తేలాల్సి ఉంది. మృతదేహాలను శ్మశాన వాటికకు తరలించడానికి సమకూర్చిన వైకుంఠ రథం నిరుపయోగంగా ఉండటంతో ప్రజాధనం వృథా అవతోందని ప్రజలు మండిపడుతున్నారు. వైకుంఠ రథం ప్రారంభోత్సవానికి నోచుకోకుండా ఉండటం వెనక మతలబు ఏమిటోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎంపీడీవో పుల్లయ్యను వివరణ కోసం ఫోన్‌లో సంప్రదించగా.. చోరీ విషయం తెలియదన్నారు. కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డిని అడగగా.. మాకు సంబంధం లేదని, మండల పరిషత్ ఆధీనంలో ఉందన్నారు. టైర్ల దొంగతనం విషయం అధికారులు, పోలీసులకు సమాచారమివ్వకుండా నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వైకుంఠ రథాన్ని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.



జీపీ ఆవరణలో నిరుపయోగంగా వైకుంఠ రథం

వాహనాలు తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

ఇల్లందకుంట: మండల కేంద్రంలో వాహనాలను ఎస్సై క్రాంతికుమార్ శనివారం తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. ఎస్సై మాట్లాడుతూ.. వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ప్రత్యేక దళాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మానకొండూర్: గంగిపల్లి శివారులోని కెనాల్ పల్లె వద్ద చేతికందే ఎత్తులోనే విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలను సరిచేయాలని స్థానిక రైతులు అధికారులను కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
ఏఈ లక్ష్మణమూర్తి, సెల్ నంబర్: 8712483319

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

హామీల అమలులో విఫలం



జమ్మికుంట: చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, నాయకులు

జమ్మికుంట: కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడంలో విఫలమైందని హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శించారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలో రూ.6,20,000 సీఎంఆర్ఎఫ్ చెక్కులను 13 మంది లబ్ధిదారులకు ఇంటింటికెళ్లి పంపిణీ చేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌రావు, కేడీసీసీ వైస్ చైర్మన్ పింగిళి రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మార్కెట్ మాజీ చైర్మన్ సత్యనారాయణరావు, మనోహర్‌రావు, పర్లపల్లి రమేశ్, తోట లక్ష్మణ్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట రూరల్: నియోజకవర్గంలోని ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని, సమస్య దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. గ్రామాల్లోని లబ్ధిదారులకు రూ.2,77,000 సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మడిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఒల్లాల రాజేందర్‌కు రూ.2లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. కొండ అర్జున్, మహేంద్రచారి, ముగల పరశురాములు, నాయకులు పాల్గొన్నారు.

పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం

గంగాధర: కాంగ్రెస్ పాలనలో పల్లెల్లో పారిశుధ్యం ఎక్కడికక్కడే పడకేసిందని, అధికారులు గ్రామాల వైపు కన్నెత్తి చూడటం లేదని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విమర్శించారు. ముప్పిడినర్సయ్యపల్లి గ్రామంలో శనివారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి శ్రమదానం చేశారు. మురుగు కాలువల్లో మురుగు తీయడంతోపాటు వీధుల్లో ఉన్న చెత్తను ఎత్తి తరలించారు. గ్రామాల్లో చెత్త ఎక్కడికక్కడే పేరుకుపోయిందని, తరలించడానికి పంచాయతీ ట్రాక్టర్లు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎగిరేది బీఆర్ఎస్ జెండానేనని రవిశంకర్ అన్నారు. బూర్గుపల్లి గ్రామంలో పార్టీ శ్రేణుల మీటింగ్ నిర్వహించారు. ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలనే కోరుకుంటున్నారన్నారు.



శ్రమదానం చేస్తున్న రవిశంకర్, నాయకులు

గ్రామాల్లో స్వచ్ఛత పరిశీలన

మానకొండూర్: స్వచ్ఛ సర్వేక్షణ్–2025లో భాగంగా పారిశుధ్య పరిస్థితిని మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వ సర్వే బృందం ఆధ్వర్యంలో శనివారం కొండపల్కల, పచ్చునూర్ గ్రామాల్లో అకాడమీ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ సూపర్‌వైజర్ రజిత, రాణి పర్యవేక్షించారు. చెత్త సేకరణ తీరు, పారిశుధ్య సిబ్బంది చెత్త తరలింపు, ప్రభుత్వ సంస్థల పనితీరు తదితర అంశాలపై నేరుగా ప్రజలతో మాట్లాడి వివరాలు సేకరించారు. చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ, సెగ్రికేషన్ షెడ్డులో ఎరువుల తయారీ, ప్లాస్టిక్ వినియోగం, ఇంకుడు గుంతల నిర్మాణం, శుద్ధమైన తాగునీటి సరఫరా, పచ్చదనం, ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, బహిరంగ ప్రదేశాల్లో పారిశుధ్య పరిస్థితి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కార్యక్రమాల అమలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని మార్కులు కేటాయిస్తూ సర్వే నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్మి, మండల పంచాయతీ అధికారి కిరణ్‌కుమార్, ఎస్‌బీఎం జిల్లా కోఆర్డినేటర్ రమేశ్, వేణు, పంచాయతీ కార్యదర్శులు మహితాబ్, జయరాజు, మామిడి శ్రీనివాస్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



ఇంకుడు గుంతలు పరిశీలిస్తున్న అధికారులు



వరి నాట్లు వేసిన బీహార్ కూలీలు

శంకరపట్నం: కన్నాపూర్ గ్రామంలో శనివారం బీహార్‌కు చెందిన మగ కూలీలు వరి నాట్లు వేశారు. మండలంలో ముమ్మరంగా వరి నాట్లు వేస్తున్నారు. మహిళా కూలీల కొరత ఉండడంతో కొంతమంది రైతులు వరి నాటు యంత్రంతో వరి నాట్లు వేస్తుండగా.. మరికొంతమంది బీహార్‌కు చెందిన మగ కూలీలతో ఎకరానికి రూ.4వేలు చెల్లించి వరి నాట్లు వేయిస్తున్నారు.

వస్తువులు అందజేత

కరీంనగర్‌రూరల్: అన్నపూర్ణ వృద్ధాశ్రమానికి అమెరికా గ్రేటర్ అట్లాంటా తెలంగాణ సొసైటీ చేయూతనిచ్చేందుకు ముందుకొచ్చింది. ఆశ్రమంలోని వృద్ధుల సౌకర్యార్థం నాలుగు వీల్‌చైర్లు, వంటల తయారీకి ఉపయోగించే పెద్ద గ్రైండర్‌ను సొసైటీ అధ్యక్షుడు నవీన్ బత్తిని, చైర్మన్ నవీన్ ఉజ్జి, స్పోర్ట్స్ కార్యదర్శి గంధ్ర శరత్‌చందర్‌రావు కొనుగోలు చేశారు. శనివారం ఆశ్రమ నిర్వాహకుడు రవీందర్‌కు వీల్‌చైర్లు, గ్రైండర్‌ను నగునూరు సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల కళాశాల అధ్యాపకులు సమత, అమరేందర్‌రావు, గంధ్ర లక్ష్మణ్‌రావు అందించారు.